శ్రీ రమణ జ్యోతి

సంపుటి-43 సంచిక - 8 హైదరాబాదు ఆగష్టు, 2023 పేజీలు - 52 రూ. 10/- సంవత్సర చందా : రూ. 100/-

# SRI RAMANA JYOTHI

Vol - 43 Issue - 8 Hyderabad August, 2023 Pages - 52 Rs. 10/- Annual Subscription Rs. 100/-



BHAGAVAN SRI RAMANA MAHARSHI



ARUNACHALA HILL (అరుణాచల గిరి)

స్మరణమా త్రముననె పరముక్తి ఫలద । కరుణామృ తజలధి యరుణాచ లమిది ॥

**శ్రీ రమణ జ్యోతి** | **Sri Ramana Jyothi**

ఆగష్టు 2023 | August 2023

ఈ సంచికలో ... | IN THIS ISSUE ...


| | | | |
|---|---|---|---|
| 1. | **డా॥ కే.యస్. గారి 109వ ప్రవచనం** | డా॥ వి. రామదాస్ మూర్తి | 3 |
| 2. | **శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు (శ్రీ దేవరాజ ముదలియార్)** | జి. శ్రీహరిరావు | 9 |
| 3. | **శ్రీ భగవాన్ నా జీవితంలోకి ఎలా ప్రవేశించారు?** | ఏ. వెంకట రమణయ్య | 15 |
| 4. | **శ్రీ భగవాన్ రమణ మహర్షి భక్తాగ్రేసరులు** | మల్లాది ఫణిమాల | 26 |
| 5. | Dealing with a Crisis | Dr K Subrahmanian | 30 |
| 6. | Ashtavakra Gita - 15 | V Krithivasan | 37 |
| 7. | Ramana Yoga Sutras | Sri Krishna Bhikshu | 41 |
| 8. | How I Came to Bhagavan | Pingali Surya Sundaram | 45 |
| 9. | Who Are You? | | 50 |


**Events in Sri Ramana Kendram in August 2023**

1. Satsang - Every Sunday - 9.00 - 10.45 a.m.
2. 14th - Punarvasu Satsang - 6.30 - 7.30 p.m.
3. 3rd Sunday - Meditation - 9.00 - 10.45 a.m.
4. 1st September - Bhagavan's Advent Day - Satsang will be held on the following Sunday i.e. 3rd September from 9 a.m. to 12.00 noon.

(పాఠకులు దయచేసి తమ ఫోన్ నంబరు, e- మెయిల్ అడ్రెస్, శ్రీ రమణకేంద్రం ఆఫీసుకు వెంటనే ఫోన్ చేయగలరు)

(Readers are requested to kindly intimate the Sri Ramana Kendram Office, their Phone Number and e-mail address)


© Copyrights of all the material used from Sri Ramanasramam publications in Sri Ramana Jyothi either in excerpted form, translated form or serialised form totally belong to Sri Ramanasramam, Tiruvannamalai.



**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు: కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్**
**(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)**

# అన్నింటికీ సమయం రావాలి

డా॥ కే.యస్. గారి 109వ ప్రవచనం

అనువాదం: డా. వి. రామదాస్ మూర్తి

ఇంతకు ముందు, శ్రీ సుబ్బారావుగారు, శ్రీమతి త్రిపుర సుందరి గారు చెప్పినట్లు, ఎప్పుడూ, ఏది జరగాలని వుందో అది జరుగుతుంది, ఏది జరగాలని లేదో, అది మనం ఎంత ప్రయత్నించి నప్పటికీ జరగదు. ఈ విషయమై ఒక ఉదాహరణ చెబుతాను. మనం ఏమి చేయాలో అది చేసి, మిగతది భగవాన్‌కు వదిలిపెట్టాలి.

సుమారు ఎనిమిదేళ్ళ క్రిందట రాజమండ్రికి చెందిన శ్రీ సూరి నారాయణ మూర్తి నాకు ఐదువందల రూపాయలు యిచ్చి, నేను వ్రాసిన వ్యాసాలను అన్నిటిని కలిపి ఒక పుస్తకంగా రూపొందించ మన్నాడు. ఆ తరువాత కొద్దిమంది కూడ అదే కార్యాని కోసం మరి కొంత ధనం ఇవ్వడం జరిగింది. ఆ వ్యాసాలను ఒక చోట చేర్చినప్పటికీ ఎందుకో నాకు దానిపై ప్రత్యేక శ్రద్ధ లేనందువల్ల దానిని పూర్తి చేయలేదు. కాని కొంత ధనం ఆ పని కోసం కొందరు యిచ్చారని, కాని వాళ్ళ కోరికను తీర్చలేదని ఒకరిద్దరితో అన్నాను. ఆ సంగతి గురించి ఎవరూ మాట్లాడలేదు. కేంద్రంలో భక్తులు మాట్లాడుతూనే వుంటారు. కేంద్రం కోసం ఎందరో భక్తులు సహాయం అందిస్తుంటారు.

## ఆలస్యమైన ముద్రణ

అతి నిస్వార్థపరులైన వ్యక్తులను నేను ఈ కేంద్రంలో చూశాను. నేను శ్రీరమణాశ్రమం వెళ్ళిన ప్రతిసారి అక్కడి అధికారులు అదే మాట అంటారు. హైదరాబాదు శ్రీరమణ కేంద్రం భక్తులు అక్కడికి వచ్చినప్పుడు తమ కోసం ప్రత్యేక వసతులు ఏవీ అడగరని, లభించిన వాటితో తృప్తిగా వుంటారని చెబుతారు. కేంద్రంలో భక్తుల కారణంగానే ఈ కేంద్రానికి ఇంత మంచి పేరు వచ్చింది. పుస్తకం కోసం డబ్బు యిచ్చిన వ్యక్తులు పుస్తకం గురించి మళ్ళీ అడగలేదు. అది అసాధారణమైనది. దాదాపు ఎనిమిది సంవత్సరాలయ్యాయి. వాళ్ళకు కృతజ్ఞుడిని.

అకస్మాత్తుగా సుమారు నాలుగు నెలల క్రిందట శ్రీ రాఘవేందర్ గారు ఆ వ్రాత ప్రతినిగురించి తెలుసుకుని ముద్రించ దలచాడు. దానికి ధనం ఎలా వస్తుందంటే, దాని గురించి చింతించాల్సిన పని లేదని పని పూర్తయిన తరువాత నాకు వెయ్యి పుస్తకాలను ఇచ్చాడు. వెయ్యి పుస్తకాలు నేను చాలనుకున్నాను, కొందరు రెండు వేలు అన్నారు. రాఘవేందర్ గారు దానికై వేల రూపాయల ఖర్చుతో మూడువేల కాపీలు ముద్రింప జేసారు. నాకు జ్ఞాపకం లేదు గాని దాదాపు పదివేల రూపాయలు లభించాయి. వ్యాపారస్తులకు ఇరవై వేల రూపాయలు పెద్ద రొక్కమే. శ్రీనాథ్ గారు కూడ ఎంతో డబ్బును ఇచ్చారు. ఎందుకు అలాగ చేశారన్నప్పుడు రాఘవేందర్ గారు ఏమీ ఫరవాలేదన్నారు. ఆ విషయం అలా ముగిసింది.

ఎనిమిది ఏళ్ళ తరువాత పుస్తకం తయారయింది. భగవాన్ ఏ విషయాన్ని ఎలా నడిపిస్తారో మనం ఊహించలేము. శ్రీ సూరి నారాయణ మూర్తిగారు రాజమండ్రి నుండి అనుకోకుండ వచ్చారు. అప్పటికి ఏదో కారణం వల్ల పుస్తకాలు ఇంకా ముద్రాలయం నుండి మనకు చేరలేదు. నేను శ్రీ రాఘవేందర్ గారిని మొదట డబ్బు పుస్తకం ముద్రణ కోసం ఐదేళ్ళ క్రితం ఐదు వందల రూపాయలు ఇచ్చినది శ్రీ నారాయణ గారేనని చెప్పినప్పుడు సంతోషించిన శ్రీ రాఘవేందర్ గారు, శ్రీ నారాయణను తమ ఇంటికి తీసుకెళ్ళి తమ వద్ద వున్న ఒక పుస్తకాన్ని శ్రీ నారాయణ గారికి ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు మనకంటే ఎక్కువగా భగవాన్ పట్టించుకుని విషయాన్ని కొలిక్కి తెస్తారని ఋజువు చేస్తాయి. మొదట ముద్రణ కోసం డబ్బు ఇచ్చినది శ్రీ సూర్యనారాయణ గారు గనుక మొదట ఆయనను తృప్తిపరచాలని శ్రీ భగవాన్ నిర్ణయించారు.

## మాట్లాడని వారూ సేవ చేస్తారు

శ్రీ నారాయణ రెడ్డి, శ్రీ శ్రీనాథ్, శ్రీ సూరినారాయణ మూర్తి గారు, ఇలాగ ఎందరో భక్తులు కేంద్రానికి సహాయం చేస్తూనే వుంటారు. శ్రీ రాజరావు గారు కేంద్రం ఒక పుస్తకాన్ని ప్రచురించాలని కోరుతూ వచ్చారు. శ్రీ కుంజుస్వామి గారి రచనను ఒక దానినిప్రచురిచాలని అనుకున్నాము. అందులో తప్పులు దొర్లాయి. శ్రీనాథ్ గారి కుటుంబ సభ్యులు అందరూ ఆ తప్పులను సరిచేయడంలో శ్రమ తీసుకున్నారు. ఆఖరుకు తప్పులు

కనిపించకుండ పుస్తకాన్ని తయారు చేయడానికి వీలయింది. ఇదే ఇలాంటి విషయాలలో శ్రీహరి గారి తల్లిగారు, రమణజ్యోతి పత్రిక మధ్యలో పిన్ను (స్టేపుల్) వేయడంలో శ్రీహరి రావు గారి కూతురు, సహాయపడేవారు. మన కేంద్రంలో పఠించే "కర్తురాజ్ఞయా" శ్లోకాన్ని శ్రీరామకృష్ణ తయారు చేశారు. కేంద్రంలో మాట్లాడే వారి కంటే బహుశః ఎక్కువ మాట్లాడనివారే ముఖ్యులని అనుకోవచ్చు. శ్రీ నరసింహ, వారి శ్రీమతిగారు కూడ కేంద్రానికి సహాయపడ్డారు. చెప్పొచ్చేదేమిటంటే ఎందరో భక్తులు కేంద్రం పనులలో తోడ్పడేవారే.

కొన్ని నిమిషాల క్రిందట వచ్చి భగవాన్ చిత్రానికి నమస్కారం చేసిన వారు శ్రీ పి.ఎస్. సుందరంగారు ఆయన శ్రీ బి.వి. నరసింహ స్వామి గారు రచించిన "ఆత్మ సాక్షాత్కారం" పుస్తకాన్ని తెలుగు లోకి అనువదించారు. ఎందరో ఆ విషయంపై రచించారు గాని శ్రీ నరసింహస్వామి వారి పుస్తకం వాటి అన్నింటిలోకి అధీకృత మైనదని చెప్పవచ్చు. ఎందుకంటే భగవాన్ దానిని స్వయంగా చదివారు. మొత్తం అంగీకరించారా లేదా అన్నది ప్రశ్న కాదు. కాని భగవాన్ ఏ రచననైనా చూడడానికి ఇస్తే, దానిని క్షుణ్ణంగా పరిశీలించేవారు. అందులో ఏవైనా తప్పులు కనిపిస్తే సరిదిద్ది తిరిగి పుస్తకాన్ని ఇచ్చేవారు. అందులో భగవాన్ గురించి ఏవైనా అవాంఛనీయమైన విషయాలు చేర్చబడి వున్నప్పటికీ కూడ భగవాన్ కూడి పదాలలోని అక్షర దోషాలను మాత్రం సరిచేసి వాపసు ఇచ్చేవారు.

## పట్టించుకోని అబద్ధాలు

ఒక వ్యక్తి తన పుస్తకంలో భగవాన్ గురించి అసహ్యాకరమైన విషయాలను చేర్చారు. భగవాన్‌కు ఇద్దరు భార్యలని, ఇలాగ తప్పుగా ఇంకెన్నో సమాచారాలను అసత్యాలను వ్రాశారు. అది కూడ భగవాన్ చూడడానికి ఇవ్వబడింది. దానిని కూడ ఆయన జాగ్రత్తగా చూసి తిరిగి యిచ్చారు. అదే భగవాన్ స్థాయికి, మన తోటివారి స్థాయికి వుండే భేదం. పేరు గల వ్యక్తి పుస్తకాన్ని చూడమని యిస్తే, బహు జాగ్రత్తగా చూస్తాం. అదే సాధారణ వ్యక్తి ఇచ్చిన దానిని ఏదో పైపైన చూసి విమర్శలు చేస్తాం. భగవాన్ అన్నింటిని ఒకే జాగ్రత్తతో చూసి, సాధారణ విషయమైతే కొన్ని ప్రశ్నలు వేసి బాగుందని తిరిగి ఇచ్చేవారు. ఒక పద్యాన్ని చూపించినా సరే, అంతే. రచించిన వ్యక్తి భగవాన్ దాన్ని పరీక్షిస్తున్న సమయంలో అక్కడ వుంటే గొప్ప అనుభవాన్ని పొందుతాడు.

తమను గురించి వ్రాయమని భగవాన్ ఎప్పుడూ ఎవ్వరినీ కోరలేదు. కాని వ్రాసి ఇచ్చిన ప్రతి దానినీ, అది పద్యం కాని మరేదైనా గాని భగవాన్‌కు ఇస్తే దానిని చదవడంతో వూరుకొనక ఒక తల్లివలె అక్కడున్న వారితో ‘‘చూశారా! నా గురించి ఈ రచన చేశారు’’ అని మిగత వారితో అనేవారు. మనం భగవాన్ అయితే తప్ప అలాగ ప్రవర్తించలేమన్నది ఎల్లప్పుడూ గుర్తుంచుకొనవలసిన విషయం. భగవాన్ ఒక రచనను చదివినప్పుడు రచయిత అక్కడ వుండి వుంటే, ఆ సంతోషం వర్ణనాతీతం. రచన గురించి నలుగురిలో చెప్పడమే గాకుండ ఆశ్రమంలో అలాంటి  కాగితాలు వుంచే ఫైలు ఒక

దానిలో, ఆ కాగితాన్ని చేర్చి వుంచమని దాపున వున్న పరిచారకునికి చెప్పేవారు. మనకు ప్రతిది ముఖ్యమైనది. ఇంతకు ముందు చెప్పుకున్నట్టు భగవాన్‌ను గురించి యింతకు ముందు చెప్పుకున్న అసత్యము, అసహ్యకరమైన రచన విషయంలో కూడ భగవాన్ ప్రవర్తనకు, దానిని చదివిన ఇతర భక్తులు భగవాన్‌కు అలా చదువను ఇచ్చినందుకు నొచ్చుకున్నారు. అది తప్పుల తడిక అని భగవాన్ అలాగ ప్రవర్తించి వుండరాదని అన్నారు. అందులోని తప్పులను చూసి రచయితకు చెప్పాలని అన్నారు. దానికి జవాబుగా ఏది తప్పు, ఏది తప్పు కాదు? మీలో కొందరు నేను సుబ్రహ్మణ్య స్వామి అని అంటారు. మరికొందరు నాకు ఇద్దరు భార్యలు, నేను దగాకోరు, మోసగాడినని అంటున్నారు. అందరికీ ఇది తప్పు, సరికాదు అని చెప్పడానికి వీలు అవుతుందా? అని ప్రశ్నించారు. ఒకరిద్దరు భక్తులు కన్నీళ్ళు పెట్టుకున్నారు.

భగవాన్ ప్రవర్తన అలాంటిది. మన విషయంలో ఏ ఒక్కరు ఒక చిన్న విమర్శ చేసినప్పటికి, మనం విపరీతంగా బాధపడతాం ఒక భగవాన్‌కే అలా ప్రవర్తించడం చేతనయ్యేది. వ్యక్తిత్వ భావనలేని భగవాన్ ఇతరులు ఏమన్నారు అన్న దానికి ఏ చలనం లేకుండా వుండేవారు. ఆయన అందరినీ ఒకే భావంతో చూచేవారు. అందరి పట్ల ఒకే విధంగా ప్రవర్తించేవారు. నిత్య జీవితంలో మనం ఇతరులు అలాగుంటే బాగుండేది, ఇలా ప్రవర్తిస్తే బాగుండేది అని అనుకుంటూ వుంటాం. ఒక జ్ఞాని మాత్రమే మనల్ని వున్న వారిని వున్నవణంగా మార్చాలని ఏ ప్రయత్నం చేయకుండ దరిచేర్చుకుంటారు.

# శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు
## (శ్రీదేవరాజ ముదలియార్)

(గత సంచిక తరువాయి) అనువాదం: జి. శ్రీహరిరావు

ఒకసారి, శ్రీ భగవాన్ ఏదో రాసుకోవడానికి ఒక నోటు పుస్తకం తీసుకురమ్మని, పరిచారకుడు మాధవస్వామికి చెప్పారు. ఆశ్రమ స్టోరులో అప్పుడు బైండు చేసినవి (6×3) నోటు పుస్తకాలుండేవి - ఓవర్‌సీర్లూ డ్రాఫ్ట్‌మెన్ తమ జేబుల్లో పెట్టుకుని తిరగేలాంటివి. ఆ నోటు పుస్తకం తేవడం మాధవస్వామి మరిచిపోయినాడు. మరుసటి రోజు కూడా శ్రీ భగవాన్ అతనికి గుర్తుచేశారు. అయినా మాధవ స్వామి మళ్ళీ మరచి పోయినాడు. మామూలుగా మాధవస్వామి చాలా తెలివైనవాడు. నిజాయితీపరుడూ, శ్రద్ధగా పనిచేసే మనిషి, మూడవ రోజున, శ్రీ కె.కె. నంబియారు గారు - ఆ రోజుల్లో జిల్లా బోర్డు ఇంజనీరుగా పని చేసేవారు - శ్రీ భగవాన్ దర్శనానికి వస్తూ, సరిగ్గా వారు మాధవస్వామిని స్టోరు నుండి తెమ్మని అడిగినలాంటి నోటు పుస్తకము తీసుకువచ్చి శ్రీ భగవాన్ కిచ్చారు! పుస్తకాన్ని ఎందుకు తెచ్చారని అడుగగా, ‘‘శ్రీ భగవాన్ తెమ్మన్నారు గనుక తెచ్చాను’’, అని సమాధానమిచ్చారు నంబియారు గారు.

‘‘అదేమిటి? నేనెప్పుడు అడిగాను?’’ అన్నారు శ్రీ భగవాన్.

అంతకు ముందు రోజు శ్రీ భగవాన్ తనకు కలలో కనపడి, తనకు కావలసిన నోటు పుస్తకము సైజూ, నాణ్యమూ, బైండింగు పద్ధతీ, లాంటివన్నీ వివరించారని శ్రీ నంబియారు అన్నారు. శ్రీ

భగవాన్ మాధవస్వామిని పిలిచి, “చూడు! నిన్ను తెమ్మంటే నీవు తేలేదు. నంబియారు గారు తెచ్చారు” అన్నారు శ్రీ భగవాన్.

అలాగే, ఒకసారి ఆశ్రమంలో రాసుకునే ఇంకు అయిపోతే, అప్పుడు సేలంలో పని చేస్తున్న శ్రీ టి. ఎస్. రాజగోపాలయ్యరు గారికి శ్రీ భగవాన్ కలలో కనపడి ఇంకు కావాలని చెప్పారట. శ్రీ రాజగోపాలయ్యరు వెంటనే ఒక పెద్ద సీసా ఇంకు కొని శ్రీ భగవాన్‌కు పంపించారట. మళ్ళీ తను కలలో కనపడ్డానని విని శ్రీ భగవాన్ ఆశ్చర్యపోయారట! ఈ కల గురించే కాక శ్రీ భగవాన్ చిహ్నాలు కనిపించాయనీ, వారి దర్శనమైనదనీ అనేక మంది చెప్పిన కథలు చాలా వున్నవి. వాటిలో కొన్నింటిని గురించి మాత్రమే ఇక్కడ వివరిస్తాను.

ఒక విదేశీ భక్తురాలు ఆశ్రమానికి వచ్చి రెండు వారాలున్నారు. ఆమె యాత్ర ఆఖరి రోజున నాతో బాటు స్కందాశ్రమానికి వచ్చారు. అక్కడ కూర్చొని మాట్లాడుతున్నప్పుడు, ఆమె “నాకు ఒక సహాయం చేయగలరా? ఈ వేళ సాయంత్రం, భోజనాలయ్యాక నేను శ్రీ భగవాన్‌తో మాట్లాడదలుచుకున్నాను. మీరు తర్జుమా చేయగలరా?” అని అడిగారు. నేను ‘సరే’ అన్నాను. ఆ రోజు సాయంత్రం ఆమె శ్రీ భగవాన్‌తో ఇలా అన్నారు, “ఈ రోజు ఉదయం నేను మిమ్మల్ని చూస్తున్నప్పుడు మీరు అకస్మాత్తుగా ఎంతో కళతో ప్రకాశిస్తూ ఇరవై సంవత్సరాల యువకుడిలాగా మారిపోయారు. ఒక గ్రీకు దేవుడిలాగా వున్నారు. తల మీద

పూలహారం లాంటిది ధరించారు. నా కళ్ళను నేను నమ్మలేకపోయాను. కానీ జాగ్రత్తగా చూసిన మీదట అదే కళ్ళజోడు పెట్టుకుని వున్నారు. ఇదెలా అర్థం చేసుకోవాలి?

శ్రీ భగవాన్ సమాధానంగా, ''నేనేమి చెప్పగలను ఇంతకు ముందు శివ ప్రకాశం పిళ్ళై గారు నేనొక పాపాయిలాగా కనిపించా నన్నారు. ఈమేమెూ నేనొక యువకుడిలా కనిపించానని అంటున్నారు. ఏం చెబుతాం?'' అన్నారు.

శ్రీ శివప్రకాశం పిళ్ళైగారు శ్రీ భగవాన్ మొట్టమొదటి భక్తులలో ఒకరు. ఆయన ఒక రోజు శ్రీ భగవాన్ శిరస్సు నుండి ఒక పసిడిఛాయ గల శిశువు బయటకు వచ్చి తిరిగి వెనక్కు వెళ్ళి పోవడం చూశారట. ఇది వారి రచించిన రచనలో ప్రస్తావించబడింది.

ఇంకొక విదేశీ భక్తుడు, వయస్సులో పెద్దవారు, మధ్యాహ్న భోజనం తరువాత కొండ తిరిగి చూద్దామని బయలు దేరారు. కొద్ది సేపట్లో ఆయన దారి తప్పారు. ఎండకూ, అలసటకూ గురియైన ఆయనకు ఏమి చేయాలో తెలియలేదు. ఆశ్రమానికి వెళ్ళాలన్నా, కొండ మీదకు వెళ్ళాలన్నా ఎలా వెళ్ళాలో పాలుబోవడం లేదు. సరిగ్గా ఆ సమయంలో శ్రీ భగవాన్ ఆయనకు ఎదురుపడి ఆశ్రమానికి యెలా వెళ్ళాలో దారి చూపించారు. వారు క్షేమంగా తిరిగి వచ్చారు. ఇంత సేపు ఎక్కడకు వెళ్ళారని స్నేహితులు అడగగా, ''కాసేపు కొండమీద తిరిగి వద్దామని బయలు దేరాను. ఎండవేడిమీ, అలసటా భరించ లేకపోయాను. ఏమి చేయలో

తెలియని పరిస్థితిలో వున్న నాకు, శ్రీ భగవాన్ ఎదురు పడి ఆశ్రమానికి దారి చూపించారు'' అని సమాధాన మిచ్చారు.

ఆశ్రమవాసులు ఆశ్చర్యపోయారు. శ్రీ భగవాన్ హాలు వదిలి యెక్కడకూ వెళ్ళలేదని వాళ్ళకు తెలుసు. ఈ సంఘటన జరిగినప్పుడు నేను చిత్తూరులో వున్నాను. దీనిని గురించి నేను 'సన్ డే టైమ్స్'లో చదివాను. శ్రీ భగవాన్ ద్వారానే ఈ విషయం నాకు నిర్ధారింపబడింది. నేను తరచూ ఆశ్రమానికి వెళ్ళే ఆ రోజులలో, ఒకసారి హాలులో కూర్చొని వున్నప్పుడు, తపాలా వచ్చింది. వాటిలో ఒక ఉత్తరం డా. పి.సి. నంబియారు వారి వద్ద నుండి వచ్చినది. అప్పుడాయన వాల్తేరులో సర్జన్‌గా పని చేస్తుండే వారు. ఉత్తరాన్ని శ్రీ భగవాన్ మాకు చదివి వినిపించారు. డాక్టరు గారు శ్రీ భగవాన్ మీద ఫిర్యాదు చేస్తున్నట్లుగా యిలా రాశారు: ''శ్రీ భగవాన్‌కు విదేశీయులంటే (ప్రేమ ఎక్కువ) పక్షపాతం చూపిస్తారు. ఇంతకాలంగా మేము శ్రీ భగవాన్ దగ్గరకు వస్తున్నాము. ఇలాంటి అద్భుతం మాకెప్పుడూ చూపలేదు. ఈ విదేశీయుడు మొదటిసారి వచ్చారు. శ్రీ భగవాన్ వెంటనే ఆయనకు తన మహిమ చూపారు''.

శ్రీ భగవాన్‌తో సహా మేమందరమూ నవ్వాము. టప్పా తెచ్చిన వారితో శ్రీ భగవాన్ అన్నారు, ''డాక్టరు గారు యిక్కడకు రావడానికి ఏమేమి త్యాగాలు చేశారో అడగండి''. ఇక్కడ ఒక విషయం తెలియ పరచాలి. డాక్టరు గారు, ఆయనను మించి ఆయన భార్య మాధవీ అమ్మాళ్, శ్రీ భగవాన్‌కు గొప్ప భక్తురాలు. అయితే డాక్టరు గారు

తిరువణ్ణామలలో సహాయక సర్జన్ (శస్త్ర చికిత్సా నిపుణులు)గా పని చేస్తున్నప్పుడు ఆయనకు శ్రీ భగవాన్ అంటే నమ్మకం వుండేది కాదు. భార్యా, భర్తలిద్దరూ ఆశ్రమానికి వచ్చినా, ఆయన బయటనే వుండి, ఆమెతో, "నువ్వు వెళ్లిరా. నాకభ్యంతరం లేదు. నేను రాను," అనే వారట. కాలక్రమాన ఆయన కూడా మారిపోయి శ్రీ భగవాన్‌కు గొప్ప భక్తులై పోయారు- మిగతా వాళ్ళ లాగా!

శ్రీ భగవాన్ మాటల్లో సారంశ మేమిటంటే, ఆ పెద్దాయన కొన్ని వేల మైళ్ళు ప్రయాణం చేసి ఆశ్రమానికి వచ్చారని.

ఇక్కడ నాకు యింకొక సంఘటన గుర్తొస్తున్నది. ఒకరోజు నాకు తపాల శాఖలో పని చేసే ఒక తెలుగు భక్తుడు కనిపించారు. ఆయన నాకు చెప్పిన వృత్తాంతమిది: "ఒకరోజు నేను తెల్లవారు ఝామునే, చాలా తొందరగా, లేచి స్నానాదులు ముగించుకొని శ్రీ భగవాన్ సన్నిధికి వెళ్ళాను. అదృష్టవశాత్తూ శ్రీ భగవాన్ మేలుకునే వున్నారు. కాళ్ళు నేలకానించుకుని కూర్చొని వున్నారు. ఎప్పటి నుండో నాకు వారి పాదాలు స్పృశించి నమస్కరించుకోవాలని కోరిక. ఆ కోర్కె ఆ రోజు నెరవేరింది. వారికి నమస్కరించుకొని గిరి ప్రదక్షిణకు బయలు దేరాను. నాకదే మొదటిసారి, కొద్ది దూరం వెళ్ళగానే, ఆ రోజు చీకటిలో నాకు భయం వేసింది. నేను చాలా తొందరగా బయలు దేరాననిపించింది. నేనా ప్రాంతాలకు కొత్త. దారి తెలియదు. నిర్మానుష్యంగా వున్నది. అలాంటి జంకు వున్న నాకు ముందుగా ఒక బైరాగి లాంటి యువకుడు కనిపించాడు. చాలా అందంగా వున్నాడు. నేనతని వెనుకనే నడవసాగాను. నాకు ధైర్యం

వచ్చింది. అతను అన్ని తీర్థాల దగ్గర ఆగి, ఆ జలము తలపై చల్లుకొనేవాడు. అన్ని దేవాలయాల దగ్గరా ఆగి నమస్కరించేవాడు. ఆయన చేసినవన్నీ నేనూ చేశాను. తెల్లవారు సమయంలో 5 గంటలకు నేను పూజ చేసుకునే నిమిత్తం ఆయనను 'తూర్పెటు వైపు' అని అడిగాను. తను మాట్లాడకుండా సంజ్ఞతో చూపించాడు. నాకు ముందుగా నడుస్తూ వున్న అతను, టౌను దగ్గరకు రాగానే అకస్మాత్తుగా మాయమై పోయాడు. ఏమని చెప్పాలి?''

''శ్రీ భగవానే మీ మీద కరుణతో మీకు దారి చూపారు. సందేహం లేదు'', అన్నాను నేను.

ఆయన మళ్ళీ ''నేను తిరిగి ఆశ్రమానికి వచ్చిన తరువాత జరిగినదంతా శ్రీ భగవాన్‌కు చెప్పాను. 'అంతా శ్రీ భగవాన్ కృప వల్లనే జరిగింది' అన్నాను. 'మంచిదే కదా!' అన్నారు శ్రీ భగవాన్ తెలుగులో'' అని ముగించారు.

తిరువత్తియూరులో శ్రీ కావ్యకంఠ గణపతి ముని గారికి వారి జాగ్రదావస్థలో శ్రీ భగవాన్ దేహధారిగా కనబడటం అందరికీ తెలిసినదే. శ్రీ భగవాన్ జీవిత కథలో ఇది చెప్పబడివున్నది. శ్రీ భగవాన్ ఏకకాలంలో ఆశ్రమంలోనూ, తిరువత్తియూరులోనూ దేహధారులై వున్నారు. ఈ విషయం, నేనూ, ఇతర భక్తులూ శ్రీ భగవాన్ స్వయంగా చెప్పగా విన్నాము.

(ఈ రచన శ్రీ రమణాశ్రమము ద్వారా ప్రచురింప బడిన 'మై రికలక్షన్స్ ఆఫ్ భగవాన్ శ్రీ రమణ మహర్షి' అనబడే గ్రంథము నుండి అనువదింపబడినది.)

# శ్రీ భగవాన్ నా జీవితంలోకి ఎలా ప్రవేశించారు

(గత సంచిక తరువాయి) శ్రీ ఏ. వేంకట రమణయ్య

శ్రీ రమణ కేంద్రం భవనంలోని మొదటి అంతస్తు నిర్మాణానికి శ్రీ జి.వి. రామారావు గారు భక్తితో, శ్రద్ధతో చాలా సేవ చేశారు. నేను యేదైనా సేవ చేశానంటే అది శ్రీ పి. కేశవ రెడ్డి గారితో, శ్రీ జి.వి. రామారావు గారితో కూడా తిరగటమే. గ్రౌండ్ ఫ్లోర్ విషయంలో శ్రీ చేన్నకేశవ రావు గారి, శ్రీ పి. మోహనరావుగారి, శ్రీ కే. వినోద్ రెడ్డి గారి, శ్రీ బొమరాశిపేట పాండురంగం గారి సేవలు మరువ లేనివి. శ్రీ యెలమంచలి మల్లయ్య గారు వారి స్వంత బుల్డోజర్‌తో రెండు సార్లు దగ్గరుండి నేల చదును చేయించారు.

శ్రీ భగవానుల అనుగ్రహంతో ఎందరో మహాత్ములు మా యింటిని పావనం చేసి, మమ్మల్ని అనుగ్రహించారు.

ముఖ్యంగా డా॥ కే.ఎస్. గారు, వారి కుటుంబ సభ్యులతో సహా; శ్రీ టి.ఎన్. వెంకట రామన్ గారు మొదలుకొని పరంపరగా శ్రీ రమణాశ్రమం యొక్క ప్రెసిడెంట్ల పదవిని నిర్వహించిన సర్వశ్రీ వి.ఎస్. రమణన్, వి.ఎస్. మణిగార్లు; యింకా సర్వశ్రీ గణేశన్ గారు; శ్రీ ఎన్. బలరామ రెడ్డి గారు; వేల్పూరు శ్రీ రమణ నిలయాశ్రమం నుండి స్వామిగారి తండ్రి శ్రీ వల్లూరి వెంకట రావుగారు; శ్రీ రాజేశ్వర రావు గారు, శ్రీ జి.వి. నరసింహా రావుగారు, శ్రీ సిద్దుల సాంబమూర్తి గారు; బులుసుపాడుకు చెందిన శ్రీ రమణ గురువు గారు, శ్రీ జిన్నూరు నాన్న గారు, శ్రీ జీ.వి.ఎస్.ఆర్. మూర్తిగారు పేర్కొనదగిన మహాత్ములు.

ఆ రోజుల్లో శ్రీ జి.పి. ఆర్. సుబ్బారావు గారు పదే, పదే వేల్పూరు వెళ్లి శ్రీ మౌన స్వామి - శ్రీరమణ స్వామి వారిని శ్రీ రమణ నిలయాశ్రమంలో దర్శించుకొని వచ్చేవారు. శ్రీ సుబ్బారావు గారు శ్రీరమణ కేంద్రం సత్సంగంలో, స్వామి వారి గురించి మాట్లాడేవారు. అలా శ్రీ. సుబ్బారావు గారు కేంద్రం సభ్యులందరికీ స్వామి వారిని పరిచయం చేశారు. శ్రీ సుబ్బారావు గారి ప్రోద్బలంతో నాకు వేల్పూరు రమణ స్వామి వారి దర్శన భాగ్యం కలిగింది. ఆ తరువాత చాలా సార్లు శ్రీ స్వామి వారు నాకు, నా కుటుంబానికి దయతో దర్శన భాగ్యం అనుగ్రహించారు. శ్రీ స్వామి వారు అపార కరుణా స్వరూపులు.

నేను మొదటిసారి శ్రీస్వామి వారి దర్శనానికి వెళ్ళినప్పుడు వారితో ఈ విధంగా విన్నవించుకొన్నాను: "స్వామీ ఇక్కడ ఆశ్రమం యింత వైభవంగా జరుగుతున్నది - ఈ విషయాలు యేవీ శ్రీ రమణాశ్రమంలో తెలియవండి. వారికి నేను విషయాలు వివరంగా వ్రాసి తెలియచేస్తాను అని అన్నాను. దానికి శ్రీ స్వామి వారు మనకెందుకండి ఈ ప్రచారం, అవసరముంటే శ్రీ రమణులే చూసుకొంటారు అని భగవానుల ఫోటో వైపు చూపించారు. దాంతో నేను వూరుకొన్నాను.

తరువాత శ్రీ స్వామి వారు శ్రీరమణాశ్రమం వారిచే ముద్రింప బడిన "నీ సహజ స్థితిలో వుండు" అనే పుస్తకాన్ని అచ్చు వేయించి భక్తులకు ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించారు. అందువల్ల ఆశ్రమం నుండి అనుమతిని పొందటానికి నన్ను ఆ పనిలో

నియోగించి అనుగ్రహించారు. దాంతో వేల్పూరు ఆశ్రమానికి సంబంధించిన విషయాలను వివరంగా శ్రీ రమణాశ్రమం ప్రెసిడెంట్ గారికి వ్రాశాను. వేల్పూరు ఆశ్రమ వివరాలు తెలిసి ప్రెసిడెంట్ శ్రీ వి.యస్. రమణన్ గారు యెంతో ముగ్ధులయ్యారు. వారు ఆ పుస్తకాన్ని అచ్చు వేయించటానికి దయతో ఒప్పుకొన్నారు. అనుమతి రావటం వల్ల 2000 కాపీలు అచ్చు వేయించి భక్తులందరికీ ఉచితంగా పంచి పెట్టారు. అదొక్కటే కాక శ్రీరమణాశ్రమ లేఖలతో సహా ప్రతి పుస్తకం 2000 కాపీలు అచ్చు వేయించి భక్తులందరికీ ఉచితంగా పంచుతున్నారు. ఈ కార్యక్రమం యిప్పటికీ నిర్విఘ్నంగా కొనసాగుతూనే వుననది.

శ్రీరమణాశ్రమం ప్రెసిడెంట్ వి.యస్. రమణన్ గారిని వేల్పూరు ఆశ్రమానికి విచ్చేయవలసినదిగా వేల్పూరు ఆశ్రమం తరపున నేను ప్రార్థించాను. వారు యెంతో దయతో అంగీకరించి, భీమవరంలో శ్రీ భగవానుల విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమానికి వచ్చినప్పుడు వేల్పూరు ఆశ్రమానికి విచ్చేశారు. ఆశ్రమాన్ని, స్వామి వారిని దర్శించిన తరువాత వారిలా అన్నారు - ''మరొకసారి యే కార్యక్రమం పెట్టుకోకుండా ధ్యానం చేసుకోవటానికి మాత్రమే వేల్పూరు ఆశ్రమానికి వస్తాను అని'', కాని అది జరగలేదు. ఆ విధంగా శ్రీ రమణాశ్రమం ప్రెసిడెంట్, వేల్పూరు వచ్చినప్పుడు వేల్పూరులో నేనుండేలాగ శ్రీరమణస్వామి వారు అనుగ్రహించారు.

శ్రీ రమణాశ్రమం ప్రెసిడెంట్ శ్రీ సుందరం గారు శ్రీ వేల్పూరు స్వామి వారి దర్శనం అనంతరం వారు శ్రీరమణాశ్రమం చేరిన

తరువాత, నేను వారికి ఫోన్ చేసి, శ్రీ వేల్పూరు స్వామి గురించి వారి అనుభవం ఏమిటని అడిగాను. వారు ఇట్లా సెలవిచ్చారు."He is great. He is next to Bhagavan. I am unable to forget his grace. Can I have a small photo of him", నా దగ్గర శ్రీ స్వామి వారి ఫోటో వున్నా, నేను పంపలేదు. శ్రీ స్వామి వారినే పంపించమని చెప్పాను. శ్రీ రమణాశ్రమం వెళ్ళే వారి ద్వారా ప్రెసిడెంట్ గారికి శ్రీ స్వామి వారే పంపించారు. ప్రెసిడెంట్ గారు అమెరికా వెళ్లే ముందు ఆ ఫోటో వారికి చేరింది.

తరువాత శ్రీ వి. గణేశన్ (శ్రీ రమణాశ్రమం) గారు రెండు సార్లు, అటు తరువాత శ్రీ మణిగారు, వారి శ్రీమతి రమణి అమ్మ (శ్రీ రమణాశ్రమం) గారితో శ్రీ రమణ నిలయాశ్రమం వేల్పూరు వచ్చినప్పుడు, నేను ఆశ్రమంలో వుండేలా అనుగ్రహించారు. అప్పుడు శ్రీ స్వామి వారు, ఆశ్రమంలో క్రొత్తగా కట్టించిన కళ్యాణ మంటపాన్ని శ్రీ మణి గారిచేత ఆవిష్కరింప చేశారు. ఆ కళ్యాణ మంటపానికి 'శ్రీ సుందర రమణ మందిరము' అనే పేరు పెట్టారు. దీనిని భక్తులు కళ్యాణానికి ఉచితంగా వాడుకొంటారు. అదే సమయంలో శ్రీ రమణాశ్రమం నుండి శ్రీ మణి గారితో వేల్పూరు వచ్చిన శ్రీ కన్నన్ గారితో గోశాలను ఆవిష్కరింప చేశారు.

శ్రీ రమణ నిలయాశ్రమం, వేల్పూరులో శ్రీ భగవానుల జయంతి, భగవానుల ఆగమన దినోత్సవం, యిలా యెన్నో పండుగలను వేడుకగా జరుపుకొంటారు. ఆశ్రమములో జరిగే అతి పెద్ద పండుగ కార్తీక అమావాస్య. అది శ్రీ స్వామి వారు మౌనం

ప్రారంభించిన రోజు. (10-12-1985 నుండి మౌనంలో వున్నారు) ఆ రోజున వేల సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకోవటానికి వచ్చిన వారు భోజన ప్రసాదాన్ని తీసుకొని వెళ్తారు. ఆ రోజున వచ్చిన ప్రతీ ఒక్కరికి ప్రసాదంతో బాటు ఉచితంగా ఒక పుస్తకం, ఒక పండు తప్పక అందజేస్తారు. ఆ పండుగకు మేము కూడా కొన్నిసార్లు వెళ్లి ఆశ్రమ సేవలో పాల్గొనటం శ్రీ స్వామి వారి కరుణ వల్ల జరిగింది.

మేము శ్రీ రమణాశ్రమం వెళ్ళినప్పుడు శ్రీ రమణాశ్రమంలో వున్న పుస్తక విక్రయ శాలలో సేవ చేయటంతో పాటు, శ్రీ యన్. బలరామ రెడ్డి గారి సేవలో కూడా వుండేవారము. శ్రీ బలరామ రెడ్డి గారు అనుగ్రహించటం వలన వారిని సేవించుకొనే సౌభాగ్యం దక్కింది. వారు వేసవి కాలంలో తిరుపతిలోనూ, తిరుమలలోనూ వుండేవారు. అలా వారు తిరుపతిలో వున్నప్పుడు, మూడు సార్లు వారిని సేవించుకోవటం జరిగింది. అలానే వారు హైదరాబాద్ వచ్చినప్పుడు 7 వారాలు వున్నారు. అప్పుడు కూడా వారిని సేవించుకొనే భాగ్యం వారు నాకు అనుగ్రహించారు.

వారు దేహం చాలించుదామని నిశ్చయించుకొన్న తరువాత, నన్ను శ్రీ రమణాశ్రమానికి రమ్మని పిలిపించుకొన్నారు. అక్కడ, వారితో కొన్ని రోజులు గడిపాను. వారు దేహం చాలించిన తరువాత, ఆఖరిసారిగా వారిని దర్శించటానికి మరియు వారి యొక్క సమాధి కార్యక్రమంలో పాల్గొనే విధంగా వారు నన్ను అనుగ్రహించారు. వారి పార్థివ దేహాన్ని, వారి స్వగ్రామమైన ఊటుకూరులో సమాధి

చేశారు. శ్రీ పి. కేశవరెడ్డి గారు దయతో నన్ను ఆ కార్యక్రమానికి వారి కారులో తీసుకొని వెళ్ళారు. శ్రీ బలరామ రెడ్డిగారి అపార కరుణకు చాలా, చాలా కృతజ్ఞుడను. ఇలా చాలామంది మహానుభావుల కరుణ వల్ల మా కుటుంబంలోని అందరమూ శ్రీ రమణుల అనుగ్రహానికి పాత్రులమవుతున్నాము.

ఒకసారి కోఠీలోని గాంధీజ్ఞాన మందిరం వ్యవహార కర్త శ్రీ కపాడియా గారు జ్ఞాన్ మందిర్ ఆవరణలో వివిధ గురువులకు సంబంధించిన ప్రవచనాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రీరమణ మహర్షుల వారి గురించి మాట్లాడాలని శ్రీ కే.యస్. గారిని సంప్రదించారు. శ్రీరమణ కేంద్రం తరుపున నేను వెళ్లి మాట్లాడాలని శ్రీ కే.యస్. గారు నిర్ణయించి, శ్రీ రాజేశ్వరరావు గారికి చెప్పారు. ఆ ప్రవచనానికి నేను వ్రాసుకొన్న దాంట్లో శ్రీ రాజేశ్వరరావు గారు కొన్ని మార్పులు చేశారు. నేను దానిని ఆ రోజు సభలో చదవటం జరిగింది. నాటి సభకు శ్రీ జి.వి. రాజేశ్వర రావు గారు, శ్రీ జి.వి. నరసింహారావు గారు హాజరయ్యారు. ఈ విధంగా శ్రీ కే.యస్. గారు అందరికీ ప్రోత్సహించేవారు.

శ్రీ భగవానులు అపార కరుణతో మాకు అనుగ్రహించినవి మరికొన్ని ఈ క్రింద వివరిస్తున్నాను:

శ్రీ జి.వి. రాజేశ్వరరావు గారు అపార కరుణతో నాపై పుత్ర వాత్సల్యాన్ని కురిపించారు. నా జీవితానికి సంబంధించిన చిన్న, పెద్ద విషయాలలో సరైన సలహాలు, సహాయాలు అందించారు. వారు ప్రతి మంగళవారం ఉదయం రాంనగర్ నుంచి న్యూ

నల్లకుంట లోని మా ఇంటికి వచ్చి దయతో మా క్షేమ సమాచారాలు విచారించేవారు.

మొదట్లో నేను శ్రీరమణ కేంద్రం సత్సంగాలకు రెగ్యులర్‌గా వెళ్ళేవాణ్ని కాదు. శ్రీ జి.వి. రాజేశ్వరరావు గారి ప్రోద్బలంతో 1980-81 నుండి క్రమం తప్పకుండా పాల్గొనటం జరుగుతూ వచ్చింది.

శ్రీ కే.యస్. గారు శ్రీరమణాశ్రమం లోని శ్రీ గణేశన్ గారిని హైదరాబాద్ రప్పించి ఇక్కడి భక్తులకు పరిచయం చేశారు. శ్రీ భగవానుల గురించి శ్రీ గణేశన్ గారు ప్రవచనములు చేశారు. శ్రీ గణేశన్ గారు వారికి తెలిసిన హైదరాబాదులోని పాత భక్తులను కలవాలని కోరిక వెలిబుచ్చారు. వారు కోరిన ఇండ్లకు నేను వారిని నా మోపెడ్ పై తీసుకు వెళ్లాను. వారు రెండవ సారి హైదరాబాద్ వచ్చినప్పుడు రమణ భక్తుని కార్లో కొన్ని ఇండ్లకు వెళ్లారు. వారితో నేను కూడా వెళ్లాను.

మా కుటుంబం అంతా శ్రీరమణాశ్రమానికి 1981లో మొదటిసారి వెళ్ళినాము. అప్పుడు శ్రీ వి. గణేశన్ గారు ఆశ్రమం వ్యవహారాలలో వారి తండ్రి గారికి సహాయంగా వుండేవారు. వారు దయతో మా కుటుంబ సభ్యులను శ్రీ భగవాన్ సన్నిధి హాలులోని, భగవానుల కఱ్ఱ, కమండలము పట్టుకొని నిలుచొన్న నిలువెత్తు ఫోటో ముందు నిలుచోపెట్టి ఫోటో తీయించారు. ఆ ఫోటోను మౌంటెన్ పాత్ ఆశ్రమ పత్రికలోనూ వేయించారు. వారు దయతో నాకు శ్రీరమణాశ్రమం సభ్యత్వం కూడా ఇప్పించారు.

మా కుటుంబం శ్రీ రమణాశ్రమం ప్రథమంగా వెళ్ళినప్పుడు శ్రీ జి.వి. రాజేశ్వరరావు గారు, తిరువణ్ణామలై రమణ నగర్‌లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని వుంటున్న శ్రీ భూపతిరాజు నారాయణ రాజు గారికి పరిచయ ఉత్తరం ఇచ్చి పంపారు. అందువల్ల శ్రీ రాజుగారు మాకు ఆశ్రమం, స్కందాశ్రమం, శ్రీ అరుణాచలేశ్వర ఆలయం వగైరా చూపించారు. అట్టిది శ్రీ రాజేశ్వర రావు గారి, శ్రీ నారాయణ రాజు గారి ప్రేమ.

హైదరాబాదు శ్రీ రమణ కేంద్రానికి స్వంత భవనం వచ్చిన తరువాత, నేను భగవానుల నిలువెత్తు ఫోటోలో భగవానుల కఱ్ఱ, కమండలం పట్టుకొని నిల్చొన్న దానికి కేంద్రానికి సమర్పించుకొందామని నా గట్టి కోరిక. ఆ ఫోటో కేంద్రంలో వుంటే కేంద్రం నిండుగా, అందంగా ఉంటుందని నా ఆలోచన. ఆశ్రమంలో వుండగా ఆ ఫోటో గురించి ప్రయత్నం మొదలు పెట్టాను. ఆశ్రమం బుక్ డిపో వ్యవహారాలను చూచేవారిని సంప్రదించాను. ఫలానా ఫోటో కావాలి నేను హైదరాబాదులోని శ్రీరమణ కేంద్రానికి సమర్పించుకోవాలి. నా ఆర్థిక పరిస్థితి మీకు తెలుసు. నా కోరిక రమణులపై భక్తికి సంబంధించినది. కనుక మీరు దానిని ఒక కాపీ నాకు మీ అసలు ఖరీదుకే ఇవ్వండి అని అడిగాను. వారు బుక్ డిపోకు నిర్వాహకులైనప్పటికి స్వయంగా నిర్ణయం తీసుకోకుండా ఫైల్‌లో పూర్తి వివరాలు వ్రాసి ఆ ఫైల్‌ను ఆశ్రమ ప్రెసిడెంట్ శ్రీ సుందరం గారికి పంపించారు. శ్రీ సుందరం గారు ఆ ఫైల్ చూసి ఆ ఫోటోను వుచితంగా హైదరాబాదు శ్రీరమణ

కేంద్రానికి యివ్వాలి అని ఆర్డర్స్ పాస్ చేసి ఫైల్‌ను వెనక్కు పంపారు. అట్లా ఆ ఫోటో నాకు ఆశ్రమం వారు ఉచితంగా ఇచ్చారు. ప్యాకింగ్ చార్జీలు కూడా తీసుకోలేదు. దానిని నేను కేంద్రానికి తీసుకొని వచ్చాను. ఇక దానికి ఫ్రేమ్ కట్టించే పని మిగిలి వున్నది. ఐతే రమణ కేంద్రంలోని భక్తులు శ్రీ ఆర్. సుధాకర్ గారు వారి స్వంత ఖర్చుతో ఫ్రేమ్ కట్టించారు. అట్లా నా కోరికను నేను పైసా ఖర్చు పెట్టకుండానే శ్రీ భగవానులు దయతో తీర్చారు. ఆ ఫోటో శ్రీరమణ కేంద్రం సత్సంగం హాలులో కొలువు తీరి వుంది. అవ్యాజ కరుణా మూర్తులు శ్రీ రమణులు.

శ్రీ రమణకేంద్రానికి సంబంధించి నాకు అరుణాచలం కొండ నుండి ఒక 'శిల'ను తీసుకొని వచ్చి శ్రీ రమణ కేంద్రంలో ఈశాన్య దిక్కున చిన్న సిమెంటు అరుగు మీద దానిని ప్రతిష్టించాలని ఒక కోరిక వుండేది. భక్తులు దానిపై కొంచెం నీళ్ళు పోస్తే శివునకు చక్కటి అభిషేకం నిర్వర్తించిన వాళ్ళు అవుతారు. ఆ పనిని నేను రమణ నగర్ (అరుణాచలం)లో నివాసముంటున్నప్పుడు ప్రారంభించాలని ఆలోచన వచ్చింది. మేము రమణ నగర్‌లో రమణాశ్రమం ప్రెసిడెంట్ గారి ఇంటికి దగ్గరలో నివాసం ఉండేవారము. మా ప్రక్క పోర్షన్‌లో తాడిపత్రి భక్తులు శ్రీ ఆదినారాయణ గారు వారి శ్రీమతితో కలసి కాపురముండేవారు. ఒకరోజు మేము నలుగురమూ భగవాన్ ముచ్చట్లు మాట్లాడు కొంటున్నప్పుడు నా కోరిక ప్రస్తావించాను. వెంటనే శ్రీ నారాయణ గారి శ్రీమతి లక్ష్మి గారు: నేను చాలా రోజుల క్రితం అరుణాచల

కోన పడమటి వాలులో ఒక మంచి శిలను చూచి బాగుందని దానిని దట్టమైన పొదల మాటున దాచి పెట్టి ఉంచాను. రేపు వెళ్లి దానిని తెచ్చుకొందామయ్యా అన్నది.

ఆ విధంగానే మరుసటి రోజు మేము నలుగురమూ బయలు దేరాము. కొండ పడమర భాగంలో చాలా లోపలికి చెట్లూ, పొదలూ, రాళ్ళూ దాటుకుంటూ ఆమె వెంట వెళ్లాం. ఆమె ఆ శిలను దాచిపెట్టిన చోటును గుర్తించటం చాలా కష్టం. అయినా ఆమె ఆ చోటును గుర్తించటం జరిగింది. ఆమె ఆ కొండ దగ్గర అంత లోపలకు వెళ్లి ఆ శిలను చూడటం, దానిని దాచటం యెందుకు చేసిందో చెప్పలేదు. ఆమె ఆ శిలను తీసుకొని తన భుజంపైన పెట్టుకొని తన చీర కొంగుతో పూర్తిగా కప్పి ఇంటికి తీసుకొని రావటం జరిగింది. ఇంటికి వచ్చే కాలిబాటను (గిరి ప్రదక్షిణ లోపలి దారి) చేరేలోగా ఇద్దరు వ్యక్తులు మహా భారీ శరీరంతో దర్శనమిచ్చారు. మానవుల కంటే చాలా ఎత్తైన శరీరాలు కలవారు. ఇద్దరూ ఒకే పెద్ద రాయిపైన కూర్చొని కాళ్ళను క్రిందకి వ్రేలాడేసు కొన్నారు. చాలా పొడవైన కాళ్ళు కలిగిన వారు. మేము దూరంగా నిలబడి దర్శనం చేసుకొన్నాము. కొద్దిసేపటి తరువాత వారు ఆ రాయి వెనుక వైపుకు దిగారు. వారు మాకు కనపడలేదు. దాంతో మేమిక ఇంటికి వచ్చాము.

శ్రీ రమణ కేంద్రానికి కావలసిన ఆ శిల గురించిన ఆలోచన మనకు రావటానికి ముందే భగవానులు ఆ శిలను మన కొరకు ఏర్పాటు చేయించారని తెలుస్తోంది. అంటే ఈ విషయంలో నేను నిమిత్తమాత్రుడనే కదా నేను చేయలేదు. భగవానులు నాతో

చేయించారని కదా. ఈ ప్రక్రియలో నేనొక పనిముట్టునే అన్న సంగతి విశదంగా కనపడుతుంది.

ఆ శిలయే ప్రస్తుతం శ్రీ రమణ కేంద్రంలో భగవానుల సన్నిధిలో విరాజిల్లుతూ, భక్తులకు దర్శనమిస్తోంది.

శ్రీ భగవానులకు, శ్రీ రమణ కేంద్రానికి, శ్రీరమణ భక్తులకు కొంత కాలం సేవ చేసినందులకుగాను భగవానులు నన్నూ, నా శ్రీమతి సత్యవతిని అనుగ్రహించి శ్రీ రమణాశ్రమం, తిరువణ్ణామలైలో కొంతకాలం ఉండటానికి అనుగ్రహించారు. ఆ సమయంలో శ్రీ అరుణాచలేశ్వర ఆలయంలో జరిగే అన్ని ఉత్సవాలను చూసి ఆనందించే భాగ్యం కలిగింది.

అందువల్ల భగవానులు మాకు సంపూర్ణమైన శాంతిని, సంతృప్తిని మరియు జీవితంలో యింక యే కోరికలూ లేని స్థితిని అనుగ్రహించారు. అక్కడ వున్నన్ని రోజులు శ్రీ వి.యస్. రమణన్ గారు, ప్రెసిడెంట్ శ్రీ రమణాశ్రమం మరియు శ్రీరమణాశ్రమంలోని యితర సభ్యులు, భక్తులు అందరూ కూడా నాయందు, నా శ్రీమతి యందు యెంతో ప్రేమను మరియు అభిమానాన్ని కురిపించారు. అందరికి కృతజ్ఞతలు. శ్రీ భగవాన్ అనుగ్రహంతో మా కుటుంబంలోని వారందరూ వారి వారి జీవితాలలో బాగానే రాణించ గల్గుతున్నారు.

శ్రీ భగవానుల ఈ అపార అనుగ్రహానికి కృతజ్ఞతాపూర్వక సాష్టాంగ ప్రణామములు తెలియచేసుకొంటూ....

ఓం నమో భగవతే శ్రీ రమణాయ

# శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు

# జె.పి. వాస్వాని

మల్లాది ఫణిమాల

1939వ సంవత్సరంలో శ్రీరమణులు హాల్లో సోఫాపై ఆసీనులై ఉన్నప్పుడు మొట్టమొదటిసారిగా వారి దర్శనం చేసుకుందామని శ్రీ జె.పి. వాస్వాని గారు హాలులోని భక్తుల నడుమకు వెళ్లి కూర్చోగానే వాస్వాని గారి మదిలో శ్రీ దక్షిణామూర్తి చిత్రం మెదిలింది. నిత్య యవ్వనులైన గురువు శ్రీ దక్షిణామూర్తి ఎత్తైన గట్టు మీద ఆసీనులై ఉండగా వారి పాదల చెంత వృద్ధులైన ఋషులు కూర్చుని ఉన్నారు. ఆ పటం కింద "సద్గురువు ఎల్లప్పుడు మౌనముద్రలో ఉంటారు! వారి మౌన వ్యాఖ్యతో శిష్యుల సందేహాలు నివృత్తి అవుతాయి" అని ఉంది.

ఈ పటంలో నిర్దేశించబడినట్లుగానే మొట్టమొదటిసారి శ్రీ జె.పి. వాస్వాని శ్రీరమణుల దర్శనార్థం శ్రీరమణాశ్రమం వెళ్ళినప్పుడు శ్రీ భగవానులు అపర దక్షిణామూర్తి వోలె మౌనంగా ఆసీనులై దర్శనమిచ్చారు. శ్రీ జె.పి. వాస్వాని పూనాలోని 'సాధు వాస్వాని మిషన్' యొక్క అధినేత. శ్రీరమణుల దర్శనం చేసుకోవడం వారి మహద్భాగ్యమనియు, ఆ పరమ పవిత్ర గురువు సన్నిధిలో కూర్చోగలగడం, కరుణాపూరితమైన గురురమణుల కళ్ళ లోకి చూడగలగటం మరియు మౌన వ్యాఖ్యా ప్రకటితమైన వారి దివ్య బోధనలను వారి సన్నిధాన కూర్చుని ఆకళింపు చేసుకో

గలగటం వారి జన్మజన్మాంతర సుకృతమని శ్రీ జె.పి. వాస్వాని అన్నారు.

గురు రమణుల బోధనలన్నిటికీ కేంద్రమైనటువంటి 'నేనెవరిని?' అనే ఒకే ఒక నిత్యమైన ప్రశ్న ఇతర ప్రశ్నలన్నిటిని నశింప జేయునని వారు తరచు అనేవారు. మౌనంగా కూర్చుని ఉన్న శ్రీరమణుల దర్శనార్థం పలు దేశాల నుంచి వారి సన్నిధికి ఎందరెందరో భక్తులు వచ్చేవారు. ఈ వచ్చే వారంతా కూడా కొన్ని వందల ప్రశ్నలో, వేలకొలది సందేహాలతో వచ్చినప్పటికీ శ్రీరమణుల పవిత్ర సన్నిధానంలో అడుగుపెట్టగానే వారి ప్రశ్నలను, సందేహాలను మరచి నిశ్చలమైన మనసు కలిగినవారై, ఏదో ఒక కొత్త ప్రశాంతతతో నిండిపోయిన ఒక దివ్యమైన లోకానికి తరలి వెళ్ళినట్లు తలచేవారు.

శ్రీరమణుల బోధ మౌనం! మరి వారి మౌనం అతి గంభీరం మరియు విశిష్టం కూడా. మహర్షి మౌనం ఆత్మసాక్షాత్కారాన్ని పొందిన అంతరాంతరాలలో ఉండే మనం అని శ్రీ జె.పి. వాస్వాని అన్నారు.

శ్రీ రమణులు పరమోత్కృష్టమైన శ్రేణికి చెందిన జ్ఞాని. అక్షరమణమాలలో వారు చెప్పిన "తిండిని నింజేరితిని తిన నా నేను శాంతమై పోవుదు అరుణాచలా..." అన్న ద్విపదని మననం చేసుకున్నప్పుడల్లా శ్రీ జె.పి. వాస్వానిగారి కళ్ళు చెమ్మగిల్లేవి. నిరుపేదల పట్లా, నిరాశ్రయుల పట్లా, ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు వెళ్లలేక పోతున్నాము అని నిరాశపడే భక్తుల పట్లా శ్రీ రమణులకు చెప్పలేనంత ప్రేమ, వాత్సల్యము ఉండేవని జె.పి.

వాస్వాని గారు తమ చుట్టు చేరిన రమణ భక్తులతో అంటూండే వారు.

శ్రీ రమణుల ప్రేమమయ తత్వాన్ని వివరిస్తూ, జె.పి. వాస్వాని అన్న మాటలివి:

''శ్రీ రమణులు కొండమీద ఉండగా నిమ్న జాతికి చెందిన స్త్రీలు మిట్ట మధ్యాహ్నం వేళ దాహంతో విలవిలలాడుతూ వస్తూ ఉండడాన్ని గమనించేవారు. వాళ్ళు నూతి నుంచి మంచి నీటిని తీసుకోవడం నిషిద్ధం కాబట్టి శ్రీరమణులే స్వయంగా వారి దాహాన్ని తీర్చడానికి తమ పవిత్ర హస్తాలతో నీటిని తోడి వారికి ఇచ్చేవారు. ఆ నిమ్న జాతికి చెందిన స్త్రీల గురించి వివరిస్తున్నప్పుడు జె.పి. వాస్వాని గారికి వారు కూడా ఆ కడజాతి స్త్రీలలో ఒకరని అనిపిస్తూ ఉండేది. శ్రీరమణుల దివ్యమైన ముఖారవిందాన్ని తిలకిస్తూ, ''స్వామీ జీవితపు గంగని నాకు అనుగ్రహించు!'' అని అడుగుతున్నట్టుగా వారిని వారు ఊహించుకునేవారు! ఇలా శ్రీరమణులను ఆర్తితో ప్రార్థిస్తున్న ప్రతిసారి శ్రీ రమణుల అనుగ్రహము వెంటనే వారికి లభ్యమైనట్లుగా వారు విశ్వసించేవారు.

శ్రీ రమణులు ఆత్మసాక్షాత్కారం పొందినప్పటికీ మానవుల మధ్యకు వచ్చి వారితో పాటు జీవించారు. వారు పొందిన ఆత్మ సంపదను అందరితో పంచుకోవటానికి సిద్ధపడ్డారు. సగటు ప్రజల భాషలో మాట్లాడారు. కేవలం కౌపీనాన్ని ధరించి అతి నిరాడంబరంగా జీవితాన్ని కొనసాగించారు. పొద్దున్న నుంచి

సాయంత్రం వరకు ఒక్కోసారి అర్ధరాత్రిళ్ళు కూడా భక్తులు వారి చుట్టూ గుమిగూడి ఉండేవారు. శ్రీరమణులు వచ్చిన వారందరినీ అంతటి ప్రేమతో ఆహ్వానించేవారు మరి!! తమ వద్దకు వచ్చిన వారందరికీ వారు ఆప్తమిత్రులే! వారి సన్నిధికి వచ్చిన ప్రతి భక్తుడికి సంబంధించిన విషయాలలో గురు రమణులు ఆసక్తి చూపేవారు. భక్తులు రైలులో వచ్చారో, భోజనం చేశారో లేదో, భక్తుల కుటుంబంలో జరిగిన విశేషాలు ఏమిటో..... అన్ని వాకబు చేసేవారు.

శ్రీరమణ సద్గురువు యొక్క బోధనల వల్ల కలిగే లబ్ధితో పోలిస్తే ప్రపంచంలోని అన్ని శాస్త్రాల పఠనం వల్ల కలిగేది అత్యల్పమని శ్రీ జె.పి. వాస్వాని గారు తేల్చి చెప్పేశారు. భగవత్ ప్రాప్తికై శ్రీరమణులు బోధించిన ఆత్మ విచారణ మార్గము మరియు శరణాగతి మార్గము -- ఈ రెండింటిలో భక్తులు ఏదో ఒకటి ఎంచుకొని వారి సాధనను కొనసాగించాలని, ఏ మార్గాన్ని అవలంబించినా ఆత్మస్థితిలో స్థిరపడుట ఖాయమని శ్రీ జె.పి. వాస్వాని అన్నారు. ''విశ్వమయమైన శక్తికి నిన్ను నీవు హృదయ పూర్వకంగా పరిపూర్ణంగా సమర్పించుకో. అటుల చేసినచో ఆ శక్తిలో ఏకమవుతావు'' అన్న శ్రీరమణుల మాటలను జీవించినంత కాలము జ్ఞప్తియందుంచుకున్న శ్రీ జె.పి. వాస్వాని గారికి గురు రమణుల పట్ల ఉన్న భక్తిశ్రద్ధలు అనుకరణీయ యోగ్యములు!

*మూలం: శ్రీరమణ మహర్షితో ముఖాముఖి*

# Dealing With A Crisis

(Talk 31)

Dr K Subrahmanian

When somebody comes into the fold of Bhagavan, he will remain there permanently. Even if we forget him for some time, he reminds us that he is there to give us all the joy in this world. Bhagavan has said that those who are caught in the sway of the *guru* are like those who are caught in the jaws of the tiger – they cannot escape him. When we come under the influence of the *guru*, he not only follows us, but also protects us in the manner we should be protected.This is the assurance Bhagavan has given us.

They say that fasting is good, which is why some people fast on a particular day. On this day, they don't eat anything; those who are totally devoted to the Lord do not drink even water. They spend the day thinking of their favourite deity or *ishta devata*. Some people observe this practice on *ekadasi* day; and then on *dwadasi* day, they have an early lunch. Some invite guests to their house on this day because it is considered a great honour.  On the day of fasting, we give the stomach some rest. Fasting is also called *upavasa*. *Upa* means 'close' and *vasa* means 'living'. That is, while fasting, one doesn't think of what one should eat or not eat; instead, one concentrates on the Lord. On this day, the mind also fasts with the body because the mind should be drawn away from this world to concentrate on the supreme being.

*Upadesa*, which means being close to the place, is given by a *guru* who sits very close to you, both physically and spiritually. He initiates you into a *mantra* that he knows is good for you. There is no universal *mantra* because each of us evolves in a different way. We talk about the various *Upanishads. Nishads* means 'sitting'. *Upanishads* are a result of the close contact between the teacher and the taught, where the *guru* talks about his experiences.

*Upavasa, upadesa* and the *Upanishads* have the word *upa*, which means 'close'. *Upavasa* is practised all over the world, and it is taken to the extreme in Islam. Ramzan is the month of fasting. The Prophet said that during this period, one should experience what it is like to go without food, so that one can understand the condition of those who go without food every day. People are asked to feed at least one or two poor people before breaking the fast every day. That is to show compassion for the poor. Very often, people are not able to do this, and so, on the last day of Ramzan, all Muslims do poor feeding. In other words, they share with those who do not have anything.

Fasting cleanses the body and the mind. When the body is starved, the mind is directed towards the Lord with greater intensity. Why does this happen? When you fall ill, you are not able to move because the body becomes weak. You suddenly realise that even though there are millions of people in the world, you are all alone. In other words, nobody can make you get up immediately, and nobody can assure you that you will not fall ill again. Even when you take the prescribed medicine, you have to wait for the fever

to go down. It is during this waiting period, when you have time to think of yourself and the world, that you realise your helplessness. It is then that you realise that there is a higher power.

